www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 04 | బుధవారం | 30 - 04 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## పోగొట్టుకున్న ఫోన్ల అందజేత



3

# ఆర్టీసీలో సమ్మె సైరన్!



- మే 6 అర్ధరాత్రి నుంచి సమ్మెలోకి కార్మికులు
- ఆర్టీసీ విలీనంపై ప్లాన్ ఏ, ప్లాన్ బీసిద్ధం చేసిపెట్టుకున్న సర్కారు?
- ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు ఇవ్వాలని, రిటైర్ అయిన 16 వేల మంది ఉద్యోగుల స్థానాలను వెంటనే భర్తీ చేయాలని కోరారు.

తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ)లో సమ్మె సైరన్ మోగనుంది. మే 6 అర్ధరాత్రి నుంచి సమ్మె చేసేందుకు కార్మికులు సిద్ధమవుతున్నారు. తమ డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం నుంచి ఎలాంటి ప్రకటన రాకపోవడంతో ప్రత్యక్ష సమ్మెకు దిగాలని ఆర్టీసీ సంఘాలు నిర్ణయించాయి. సమ్మె కారణంగా మే 7వ తేదీ మొదటి షిఫ్టు నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు విధుల్లో ఉండరని జేఏసీ ప్రకటించింది. ఆర్టీసీ కార్మికులకు సంబంధించి 21 అంశాలను ప్రస్తావిస్తూ.. వాటిని పరిష్కరించాలని, లేదంటే తదుపరి కార్యాచరణకు సిద్ధమవు తామంటూ జేఏసీ నేతలు జనవరి 27న ఆర్టీసీ యాజమాన్యానికి నోటీసులు ఇచ్చారు. కార్మికులతో చర్చలు జరపాల్సిందిగా పేర్కొంటూ లేబర్ కమిషనర్ కార్యాలయ అధికారులు కూడా ఆర్టీసీ యాజమాన్యానికి గతంలో లేఖ పంపారు. అయితే ఎన్నికల కోడ్ కారణంగా చర్చలకు హాజరు కావడం లేదని చివరి నిమిషంలో ఆర్టీసీ అధికారులు సమాచారం పంపించారు. ఆ తర్వాత మరోసారి సమావేశం ఏర్పాటు చేయాలని జేఏసీ నేతలు కోరినా.. ఫలితం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో సోమవారం జేఏసీ నేతలు లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద సమావేశమై సమ్మె తేదీని ప్రకటించారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఇచ్చిన సమ్మె నోటీసుపై ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం 2



## పాకిస్థాన్‌కు భారత్ మరో
# భారీ షాక్

తొలిఅడుగు, న్యూఢిల్లీ : పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్, పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దాయాది దేశంపై భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంది. దీంతో ఇండియాపై పాక్ ఆంక్షలకు దిగింది. ఈ క్రమంలో తమ గగనతలంపై మన దేశ విమానాల రాకపోకలను బ్యాన్ 2

## పాకిస్థాన్‌కు ఆర్థికంగా ఉచ్చు
# బిగిస్తున్న భారత్



తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్ ల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ తరుణంలో దాయాదికి తగిన బుద్ధి చెప్పేందుకు భారత్ సిద్ధమైంది. ఇప్పటికే ఆర్థిక సమస్యలతో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ దేశాన్ని అన్నివైపుల నుంచి 2

## తొక్కిసలాట ఘటన.. ఆసుపత్రి నుంచి
# శ్రీతేజ్ డిశ్చార్జ



2

తొలిఅడుగు, హైదరాబాద్ : గత ఏడాది డిసెంబరులో హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్‌లో 'పుష్ప-2' సినిమా ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడిన బాలుడు శ్రీతేజ్, దాదాపు ఐదు నెలల

# పర్శ సాయికి అండగా ఉంటాం

- రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా సాయం
- ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం: సీఎం రేవంత్



తొలిఅడుగు, హైదరాబాద్ : జనగామలోని కుర్మవాడకు చెందిన బాలుడు పర్శ సాయి కుటుంబానికి అండగా ఉంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ మేరకు మంగళవారం ఎక్స్‌లో పోస్టు పెట్టారు. "పర్శ సాయి దీన పరిస్థితి నా దృష్టికి వచ్చింది. ఆ బాలుడి ఆరోగ్యం, తల్లిదండ్రుల ఆర్థిక స్థితి వివరాలు తెలుసుకుని ప్రభుత్వం వైపు నుంచి చేయగలిగిన సహాయ సహకారాలు అందించాలని అధికారులను ఆదేశించాను. రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పర్శ సాయి ఇంటికి వెళ్లి పరిశీలించారు. ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు, ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. సాయికి నిమ్స్‌లో 2



## కాంగ్రెస్ నేతలకు
# వార్నింగ్

2

తొలిఅడుగు, న్యూఢిల్లీ : కాంగ్రెస్ అంటేనే.. తగువులు, కొట్లాటలు, ప్రజాస్వామ్యం ఎక్కువ అని అంటుంటారు. అటువంటిది క్లిష్ట సమయంలో పార్టీ నేతల మాటలు.. అగ్గికి ఆజ్యం పోసేలా ఉన్నాయి. ఒకరు యుద్ధం చేయాలంటే, మరొకరు శాంతి అంటున్నారు. ఇంకొకరు సింధూ జలాలు ఆపడం

## కశ్మీర్‌లో 48 పర్యాటక
# ప్రాంతాలు మూసివేత




తొలిఅడుగు, కశ్మీర్ : పెహల్‌గామ్ ఉగ్రదాడితో కేంద్ర ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. కశ్మీర్ లోయలో భద్రతను కట్టుదిట్టం చేసింది. ఉగ్రవాదుల కోసం ఐదు రోజులుగా వేట కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలోనే కశ్మీర్ ప్రభుత్వం తాజాగా కీలక 2

# పదోన్నతులు ఇవ్వొద్దు




తొలిఅడుగు, హైదరాబాద్ : డివిజన్ బెంచ్‌లో పెండింగ్‌లో ఉన్న రివ్యూ పిటిషన్ తేలే వరకు ఎలాంటి పదోన్నతులు కల్పించరాదని ట్రాన్స్‌కో, జెన్కో ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ విద్యుత్ సంస్థలకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ ఆవిర్భవించిన 2014 జూన్ 2 నుంచి సీనియారిటీని లెక్కించి, ఇప్పటి వరకు ఇచ్చిన పదోన్నతులను సమీక్షించి, తగిన విధంగా పదోన్నతులు కల్పించాలంటూ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం, బీసీ, ఓసీ ఉద్యోగుల ఐకాస నాయకులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదిస్తూ సీనియారిటీతో సంబంధం లేకుండా తాత్కాలిక పద్ధతిలో షరతులతో కూడిన పదోన్నతులు ఇస్తున్నారని, ఫలితంగా పలువురు బీసీ, ఓసీ ఉద్యోగులు పదోన్నతులు రాక నష్టపోతు న్నారని పేర్కొన్నారు. పదోన్నతులపై ఇప్పటికే రివ్యూ పిటిషన్ పెండింగ్‌లో ఉన్నందున అది తేలేవరకు విద్యుత్ సంస్థల్లో ఎలాంటి ప్రమోషన్లు ఇవ్వరాదని ఉత్తర్వులు జారీ చేసింది.

## 'కర్మణ్యే వాధికారస్తే'
# అంటూ స్మిత ట్వీట్



తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శిగా పనిచేస్తున్న స్మితా సబర్వాల్‌ను ప్రభుత్వం బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఆమె స్థానంలో సీనియర్ ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్‌కు పర్యాటక శాఖ బాధ్యతలను అప్పగించింది. స్మితా సబర్వాల్‌ను రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్య కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీ నేపథ్యంలో ఎక్స్ వేదికగా స్మితా సబర్వాల్ స్పందించారు. భగవద్గీతలోని "కర్మణ్యే వాధికారస్తే, మా ఫలేషు కదాచన" 2

## పాకిస్థాన్‌కు భారత్
# మరో భారీ షాక్

చేసింది. ఈ నేపథ్యంలో కేంద్రం కూడా ప్రతీకార చర్యలకు సిద్ధమైనట్లు సమాచారం. పాక్ ఎయిర్‌లైన్లకు మన గగనతలాన్ని మూసివేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం ఈ ప్రతిపాదన పరిశీలన దశలో ఉంది. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు అని కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఓ అధికారి వెల్లడించినట్లు సమాచారం. ఒకవేళ భారత ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటే... అది పాక్ ఎయిర్‌లైన్లపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. పాకిస్థాన్ ఫ్లైట్స్ సింగపూర్, థాయ్‌లాండ్, మలేసియా తదితర దేశాలకు వెళ్లాలంటే మన గగనతలాన్ని దాటాల్సిందే. ఇప్పుడు ఇండియా బ్యాన్ చేస్తే... దక్షిణాసియా ప్రాంతాలకు వెళ్లేందుకు చైనా లేదా శ్రీలంక మీదుగా విమానాలను మళ్లించాల్సి ఉంటుంది. అప్పుడు ప్రయాణ సమయంలో పెరగడంతో పాటు నిర్వహణ వ్యయం కూడా తడిసి మొపెడవుతోంది. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పాక్ విమానయాన సంస్థలకు ఇది మరింత భారంగా మారుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక, భారత విమానాలపై తమ గగనతలంలో ప్రవేశించకుండా నిషేధం విధించిన పాక్ ఇప్పటికే భారీగా నష్టపోతున్న విషయం తెలిసిందే. ఈ నిర్ణయం వల్ల మనకంటే కూడా దాయాది దేశానికే ఎక్కువ ఆర్థిక నష్టమని నిపుణులు అంటున్నారు. ఇప్పటివరకు భారత్ నుంచి పాక్ గగనతలం మీదుగా వారానికి 800కి పైగా అంతర్జాతీయ విమానాలు రాకపోకలు కొనసాగించేవి. ఇందుకోసం ఓవర్‌ఫ్లైట్ ఫీజు కింద పాక్ రోజుకు 1లక్ష 20వేల డాలర్లు వసూలు చేసేది. ఇప్పుడు ఆ మొత్తాన్ని పాక్ నష్టపోవాల్సిందే.

# కాంగ్రెస్ నేతలకు వార్నింగ్

మొదటిపేజీ తరువాయి



తప్పంటూ మాట్లాడుతున్నారు. నేతల తలోమాట చూసి.. రాహుల్ గాంధీకి చిర్రెత్తుకొచ్చింది. పహాల్గామ్ దాడిపై పార్టీ లైన్ దాటొద్దని స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. దేశ భద్రతకు సంబంధించిన అంశంలో సొంత వ్యాఖ్యలు చేయొద్దని ఆదేశాలిచ్చారు. తాను, ఖర్గే చెప్పిందే ఫైనల్ అని.. ఉగ్రదాడిపై ఎవ్వరూ సొంత అభిప్రాయాలు చెప్పొద్దని సూచించారు. అంతకుముందు కర్నాటక సీఎం సిద్దరామయ్య, శశిథరూర్, కాంగ్రెస్ సీనియర్ నేత సైఫుద్దీన్ సొజ్ వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. పాకిస్తాన్‌తో యుద్ధాన్ని తాను వ్యతిరేకిస్తునట్టు చెప్పారు కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య. శాంతిని కోరుకుంటునట్టు తెలిపారు. అంతేకాదు ఉగ్రదాడిలో నిఘా వ్యవస్థల వైఫల్యం ఉందన్నారు సిద్దరామయ్య.. సర్జికల్స్ స్ట్రైక్స్, వైమానిక దాడికి మించింది ఇప్పుడు చేయాలన్నారు కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్. దేశమంతా సైనిక దాడికి కోసం ఎదురు చూస్తుందని చెప్పారు. కశ్మీర్‌కు చెందిన కేంద్ర మాజీమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత సైఫుద్దీన్ సొజ్.. సింధు నీళ్లను ఆపడం దండగ అన్నారు. సర్‌ప్లస్ వాటర్‌ను ఆపి ఏం చేస్తారని ప్రశ్నిస్తున్నారు. యుద్ధం కాలంలోనూ ఆగని ఒప్పందం.. ఇప్పుడు ఆపడం కరెక్ట్ కాదన్నారు సైఫుద్దీన్ సొజ్. కాంగ్రెస్ నేతల మాటలతో అటు పార్టీని డ్యామేజ్ చేయడంతో పాటు.. ఇటు ప్రభుత్వానికి ఒక అస్త్రం ఇచ్చేలా ఉన్నాయి. దీంతో.. కాంగ్రెస్ అధిష్టానం రంగంలోకి దిగింది. హద్దు దాటి మాట్లాడే నాయకులు. ఇకనైనా సెట్‌రైట్ అవుతారో లేదో చూడాలి.

# కశ్మీర్‌లో 48 పర్యాటక ప్రాంతాలు మూసివేత



నిర్ణయం తీసుకుంది. కశ్మీర్‌లోని పలు పర్యాటక ప్రాంతాలను మూసివేసింది. పెహల్‌గామ్ ఉగ్రదాడిపై ఆగ్రహంతో ఉన్న సైన్యం.. కశ్మీర్‌లోని ఉగ్రవాదుల ఇళ్లను ధ్వంసం చేస్తున్న విషయం తెలిసిందే. ఇందుకు ప్రతీకారంతో రగిలిపోతున్న ముష్కరులు.. పెద్ద ఎత్తున దాడులు, హత్యలకు ప్లాన్ చేస్తున్నట్లు నిఘా వర్గాల నుంచి హెచ్చరికలు వస్తున్నాయి. కశ్మీర్ లోయలో మరిన్ని ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందన్న నిఘా సంస్థల హెచ్చరికలతో అప్రమత్తమైన ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. కశ్మీర్‌లో మొత్తం 87 పర్యాటక ప్రాంతాలుండగా.. అందులో 48 ప్రాంతాలను మూసివేసింది. ఆ ప్రాంతాల్లో సాయుధ బలగాలతో భద్రత కల్పించిన తర్వాతే వాటిని తిరిగి ఓపెన్ చేస్తామని వెల్లడించింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న టూరిస్ట్ ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు తెలిపింది.

# ఆర్టీసీలో సమ్మె సైరన్!

నుంచి ఎటువంటి స్పందన రాలేదని జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, కో-చైర్మన్ హనుమంతు ముదిరాజ్ తెలిపారు. ఎన్ని రకాలుగా ఒత్తిడి తెచ్చినా ప్రయోజనం లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మెకు వెళున్నట్లు చెప్పారు. సోమవారం లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపేందుకు జేఏసీ పిలుపునివ్వగా ప్రభుత్వం, యాజమాన్యం కార్మికులను భయబ్రాంతులకు గురిచేస్తూ నిరసనలో పాల్గొనకుండా అడ్డుకునే ప్రయత్నం చేశాయని అన్నారు. హైదరాబాద్‌తోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడిక్కడ కార్మికులను అక్రమంగా అరెస్ట్ చేశారని, దీనిని జేఏసీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. అక్రమ అరెస్టులు, కార్మికులపై అణచివేతలు ఇలాగే కొనసాగిస్తే మెరుపుసమ్మె చేపడతామని హెచ్చరించారు. కాగా, సమ్మె నోటీసులో ఆర్టీసీ జేఏసీ ప్రధానంగా 21 అంశాలను ప్రస్తావించింది. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, ట్రేడ్ యూనియన్ల పునరుద్ధరణ, 2017 వేతన సవరణ జవరణ జరిగినా... ఇప్పటివరకు ఎరియర్స్




మొదటిపేజీ తరువాయి

అందకపోవడం, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు 2017 వేతన సవరణ ఫిక్సేషన్లు జరపకపోవడం, 2021 వేతన సవరణ కాలపరిమితి అయిపోయి నందున వెంటనే వేతన సవరణ జరిపి కార్మికులను ఆర్థికంగా ఆదుకోవడం వంటి అంశాలను నోటీసులో జేఏసీ పేర్కొంది.

# పాకిస్థాన్‌కు ఆర్థికంగా ఉచ్చు బిగిస్తున్న భారత్

మొదటిపేజీ తరువాయి

దిగ్బంధించేలా చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో ఎగుమతి చేసే ఔషధాలు, ఫార్మా ఉత్పత్తులు వివరాలను డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ సేకరిస్తోంది. ఆ వివరాలను అత్యవసరంగా పంపాలని ఫార్మా ఎక్స్‌పోర్ట్ బాడీ ఫార్మెక్సిల్‌ను కోరింది. తాము పాకిస్థాన్‌కు ఎగుమతి చేస్తున్న ఫార్మా ఉత్పత్తుల డేటాను కోరామని, ఫార్మాస్యూటికల్స్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆ దిశగా పనిచేస్తోందని, త్వరలో ఆ వివరాలు పంపనుందని డిపార్టుమెంట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్‌కు చెందిన ఓ సీనియర్ అధికారి జాతీయ మీడియాకు తెలిపారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం.. భారత ఫార్మా ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటున్న 219 దేశాల్లో పాకిస్థాన్ 38వ స్థానంలో ఉందని అన్నారు.

పాకిస్థాన్‌కు దుబాయ్ ఒక ప్రధాన వాణిజ్య కేంద్రమని, భారత్ నుంచి యూఏఈకి ఎగుమతి అయ్యే ఔషధాలను తిరిగి పాకిస్థాన్ దిగుమతి చేసుకుంటుందని, భారత్ ఈ వాణిజ్య సంబంధాలను తెంచుకోవడం ద్వారా పాకిస్థాన్‌పై తీవ్ర ప్రభావం పడనుందని మరో అధికారి అంచనా వేశారు. కాగా రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు తీవ్ర ఒత్తిడికి గురికావడం ఇదే తొలిసారి కాదు. బాలాకోట్ వైమానిక దాడులు, ఆర్టికల్ 370 రద్దు తర్వాత కూడా ఈ పరిస్థితులు కనిపించాయి. మరోవైపు పాకిస్థాన్‌కు ఎలక్ట్రానిక్స్, ఈ-కామర్స్ వస్తువుల ఎగుమతిని కూడా పరిమితం చేయాలని భారత్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. వాటిపై ఆంక్షలు విధించే దిశగా యోచన చేస్తున్నట్లు సమాచారం. అయితే భారత్-పాకిస్థాన్ మధ్య డెరెక్ట్ వాణిజ్యం చెప్పుకోదగ్గ స్థాయిలో ఉండదు. యూఏఈ, శ్రీలంక, సింగపూర్ తదితర దేశాల నుంచి భారత్ వస్తువులు పాకిస్థాన్‌కు చేరుతుంటాయి. వాటిలో బంగారం, విలువైన రంగురాళ్లు, ఆభరణాలు, ఎలక్ట్రానిక్స్, ఈ కామర్స్ ఉత్పత్తులు ఉన్నాయి.

# పర్శ సాయికి అండగా ఉంటాం

మొదటిపేజీ తరువాయి

వైద్యం అందించడానికి నిర్ణయించారు” అని తెలిపారు. కంచి కామకోటి పీఠం 71వ ఆచార్యులుగా దుడ్డు సత్య వెంకట సూర్య సుబ్రహ్మణ్య గణేశ్ శర్మ అభిషేక వేడుక బుధవారం జరగనున్న నేపథ్యంలో ఆయనకు సీఎం రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు. ఆయన రుగ్వేద పండితులుగా బాసర సరస్వతి దేవికి, తెలంగాణ ప్రాంతానికి ఎనలేని ధార్మిక సేవచేశారని గుర్తుచేశారు. ఈ గురు పరంపర ధర్మాన్ని, జ్ఞానాన్ని, శాంతిని సతతం అందించాలని కోరుకుంటున్నట్టు పేర్కొన్నారు.

**– సీఎంను కలిసిన జస్టిస్ షమీమ్, జస్టిస్ శివశంకర్..**

రాష్ట్ర మానవ హక్కుల సంఘం చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జస్టిస్ షమీమ్ అక్తర్, పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ చైర్మన్‌గా నియమితులైన జస్టిస్ శివశంకర్ మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి సీఎం శుభాకాంక్షలు చెప్పారు. కాగా, రాష్ట్ర పరిశ్రమలు, పెట్టుబడుల విభాగం సీఈవోగా నియామకమైన జయేశ్ రంజన్, అదే విభాగానికి అదనపు సీఈవోగా నియామకమైన



ఐఏఎస్ ఈ.వీ నర్సింహారెడ్డి కూడా సీఎంను కలిశారు.

# తొక్కిసలాట ఘటన.. ఆసుపత్రి నుంచి శ్రీతేజ్ డిశ్చార్జ్

మొదటిపేజీ తరువాయి

సుదీర్ఘ చికిత్స అనంతరం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి కొంత నిలకడగా ఉండటంతో, వైద్యులు అతడిని డిశ్చార్జ్ చేసి, తదుపరి సంరక్షణ కోసం రిహాబిలిటేషన్ కేంద్రానికి తరలించాలని సూచించారు. 'పుష్ప-2' చిత్రం ప్రచార కార్యక్రమంలో జరిగిన ఈ దురదృష్టకర సంఘటనలో శ్రీతేజ్ తల్లి రేవతి మరణించిన విషయం తెలిసిందే. శ్రీతేజ్ మొత్తంగా 4 నెలల 25 రోజుల పాటు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. 15 రోజుల క్రితం ఐసీయూ నుంచి సాధారణ గదికి మార్చినట్లు అతని తండ్రి భాస్కర్ తెలిపారు. బాలుడి ఆరోగ్యం ఇన్ఫెక్షన్లు లేకుండా నిలకడగా ఉందని వైద్యులు నిర్ధారించారు. అయితే, ఫిజియోథెరపీ, సంరక్షణ కోసం రిహాబిలిటేషన్ కేంద్రానికి తరలించాలని వైద్యులు సూచించారు. అక్కడ సుమారు 15 రోజుల పాటు ఫిజియోథెరపీ అందించిన తర్వాత ఇంటికి తీసుకెళ్లవచ్చని వైద్యులు చెప్పినట్లు తెలుస్తోంది. శ్రీతేజ్ ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి తండ్రి భాస్కర్ మాట్లాడుతూ, “బాబు ఇప్పుడు కళ్లు తెరిచి చూస్తున్నాడు. ద్రవాహారాన్ని పైపు ద్వారా అందిస్తున్నాం. అయితే, మెదడు ఇంకా పూర్తిగా కోలుకోలేదు. మమ్మల్ని ఎవరినీ గుర్తుపట్టడం లేదు” అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో ఎక్కువ కాలం ఉంటే ఇన్ఫెక్షన్ల ప్రమాదం ఉంటుందని, రిహాబిలిటేషన్‌కు వెళితే కొంత మెరుగుదల ఉండొచ్చని వైద్యులు చెప్పారని ఆయన అన్నారు. శ్రీతేజ్‌ను ఎప్పటికీ జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఉందని భాస్కర్ తెలిపారు. తమకు అండగా నిలిచిన వారికి భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు. “పుష్ప-2 చిత్ర యాజమాన్యం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వం మాకు ఎంతగానో సహాయం చేశారు. బాబు ఆస్పత్రిలో చేరిన రెండో రోజు నుంచే మాకు అండగా నిలిచారు. కిమ్స్ యాజమాన్యం, వైద్యులు కూడా చికిత్స విషయంలో ఇప్పటివరకు డబ్బుల ప్రస్తావన తేలేదు. డిశ్చార్జ్ సమయంలో కూడా ఎలాంటి ఇబ్బంది పెట్టలేదు” అని భాస్కర్ వివరించారు.

కుటుంబ పరిస్థితి గురించి మాట్లాడుతూ, “శ్రీతేజ్ చెల్లెలు 'అమ్మ ఏది?' అని అడుగుతోంది. ఊరెళ్లిందని చెబుతున్నాం. పాప మాట్లాడుతున్నా శ్రీతేజ్ స్పందించడం లేదు. మాకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు” అని భాస్కర్ పేర్కొన్నారు. శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు ఆకాంక్షిస్తున్నారు.

## 'కర్మణ్యే వాధికారస్తే' అంటూ స్మిత ట్వీట్

మొదటిపేజీ తరువాయి

శ్లోకాన్ని ఉటంకిస్తూ ఆమె తన పోస్ట్‌ను ప్రారంభించారు. “పర్యాటక శాఖలో నాలుగు నెలలు పనిచేశాను. నా వంతుగా అత్యుత్తమంగా సేవలు అందించేందుకు ప్రయత్నించాను. రాష్ట్రానికి మొట్టమొదటిసారిగా, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 2025-30 పర్యాటక విధానాన్ని తీసుకువచ్చాం. ఇది ఇప్పటివరకు నిర్లక్ష్యం చేయబడిన పర్యాటక ప్రాంతాలకు దిశానిర్దేశం చేయడంతో పాటు, పెట్టుబడులను ఆకర్షించడానికి బలమైన పునాదిగా నిలుస్తుంది” అని ఆమె వివరించారు. హైదరాబాద్ లో జరగనున్న మిస్ వరల్డ్ పోటీల గురించి ఆమె ప్రస్తావిస్తూ... “ఒక గ్లోబల్ ఈవెంట్‌కు అవసరమైన ప్రణాళిక, మౌలిక సదుపాయాల ఏర్పాటుకు పునాది వేశాను. ఇది అనేక అవకాశాలకు తలుపులు తీస్తుందని నేను విశ్వసిస్తున్నాను. పర్యాటక శాఖలో పనిచేయడం గర్వంగా, గౌరవంగా భావిస్తున్నాను” అని అన్నారు. స్మితా సబర్వాల్ చేసిన ఈ పోస్ట్‌పై పలువురు నెటిజన్లు స్పందిస్తూ, పర్యాటక రంగంలో ఆమె చేసిన కృషిని ప్రశంసిస్తూ కామెంట్లు పెడుతున్నారు.

కాగా, ఇటీవల హైదరాబాద్ శివార్లలోని కంచ గచ్చిబౌలి భూముల కేటాయింపు వ్యవహారంలో స్మితా సబర్వాల్ ప్రభుత్వ వైఖరిని ప్రశ్నిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం చర్చనీయాంశమైంది. ఈ వివాదం నేపథ్యంలోనే ఆమెపై బదిలీ వేటు పడి ఉండవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గచ్చిబౌలి భూముల అంశంలో ఆమెకు పోలీసులు నోటీసులు జారీ చేసిన విషయం కూడా తెలిసిందే.

# ఈనెల 30న శ్రీకాంతా చారి మెమోరియల్ అవార్డ్స్

# 2025 జనగామ జిల్లా ఉద్యమకారులకు ప్రధానం

తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 29 : ఈనెల 30న రంగారెడ్డి జిల్లాలో నింగి నేల మేము సైతం మీ ఆత్మీయ నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్వర్యంలో తెలంగాణ మలి విడత తొలి అమరుడు శ్రీకాంతా చారి మెమోరియల్ అవార్డ్స్ 2025 అవార్డులు కొంత మంది జనగామ జిల్లా తెలంగాణ ఉద్యమకారులకు అందజేస్తున్నామని

తెలంగాణ ఉద్యమ కణం, ఒయు జెఏసి చైర్మన్ దరువు అంజన్న అన్నారు. జనగామ జిల్లా కేంద్రం విజయ కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం నాడు కవులు కళాకారుల ఐక్యవేదిక అధ్వర్యంలో శ్రీకాంత్ చారి మెమోరియల్ అవార్డ్స్ 2025 కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమానికి ఐక్యవేదిక అధ్యక్షులు జి.కృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దరువు అంజన్న మాట్లాడుతూ ఈనెల 30వ తేది బుధవారం నాడు ఉదయం 10.30 గంటలకు మల్లారెడ్డి గార్డెన్,బడంగ్ పేట్,బాలా పుర్,రంగారెడ్డి జిల్లాలో అవార్డు ప్రధానం చేస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రములోని 33 జిల్లాలోని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు, కళాకారులకు శ్రీకాంత్ చారి పేరిట అవార్డులు యిస్తున్నామని తెలిపారు.అలాగే జనగామ జిల్లా నుండి ఉద్యమకారులు, కళాకారులను కొంత మందిని గుర్తించామని అన్నారు. వీరిలో దిగోజు నర్సింహచారి, అయిలా సోమనర్సింహచారి, మద్దోజు గంగా భవానీ, జి.కృష్ణ, పెట్లోజు సోమేశ్వరాచారి, గట్టగల్ల సంజీవ, గజవెల్లి ప్రతాప్, చిలుమోజు సాయికిరణ్, సురేష్ మహాజన్, మేద





సుధాకర్ ఉన్నారని ఆయన వివరించారు. ఈ కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో అవార్డు గ్రహీతలు జి.కృష్ణ, పెట్లోజు సోమేశ్వరాచారి, గజవెల్లి ప్రతాప్, చిలుమోజు సాయికిరణ్, జనగామ రచయితల సంఘం అధ్యక్షులు నక్క సురేష్, రంగరాజు ప్రసాద్, అఫ్జల్, గుండె కనకయ్య, ఉమాపతి,కుమార్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి అధికారులకు పీఆర్పీ వచ్చేనా?

## కోలిండియా ఇచ్చినా.. చెల్లించని సంస్థ యాజమాన్యం



హైదరాబాద్, తొలి అడుగు సింగరేణి సంస్థలో పనిచేస్తున్న అధికారులకు పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే (పీఆర్పీ) ఇంకా అందలేదు. బొగ్గు ఉత్పత్తిలో అగ్రగామి సంస్థయైన కోలిండియా తన సిబ్బందికి పీఆర్పీ ఇచ్చినా సింగరేణి మాత్రం ఇంతవరకు చెల్లించలేదని అధికారులు వాపోతున్నారు. సంస్థ ఉన్నతాధికారులు చొరవ తీసుకుని పీఆర్పీని తక్షణమే చెల్లించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సింగరేణిలో పనిచేసే అధికారులకు సంస్థ పనితీరు, పనిచేస్తున్న గని, వ్యక్తిగత పనితీరు ఆధారంగా ఈ పీఆర్పీని ఏటా చెల్లిస్తారు. అయితే నిరుదు పీఆర్పీ చెల్లించకపోవడంతో కొందరు హైకోర్టును కూడా ఆశ్రయించారు. బీఆర్ఎస్ హయాంలో 2014 నుంచి 22 వరకు ఏటా చెల్లించారు. 2022 -23కు మాత్రం ఆగింది. కాగా, 2007-14 వరకు రూ.65 కోట్లు, 2022 -23కాలానికి రూ. 115 కోట్లు చెల్లించాల్సి ఉందని అధికారులు పేర్కొంటున్నారు. సంస్థ పరిధిలో 2,500మంది అధికారులున్నారు. దీంతో పీఆర్పీ కింద ఒక్కో అధికారికి రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు వచ్చే అవకాశం ఉన్నదని అంచనాలేసుకుంటున్నారు.

# నంచర్లలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ స్థల పరిశీలన




తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిధి:- ఏప్రిల్ 29 : ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ గారి సిఫారసు మేరకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక చేసిన లబ్ధిదారులు నిర్మాణం చేసుకునే స్థల పరిశీల చేసిన అధికారులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి శంషార్ అలీ పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కుంటాల అంజయ్య మేక మాధవి సుల్తాన్ జమున స్థానిక నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి లింగాల తిరుపతి వడ్కాపురం అనిల్ కుంటాల బాబు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం 2025 అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్, భద్రాచలం దామోదర్ రావు

**- భూ భారతి చట్టం రైతుల భూములకు రక్షణ కవచం పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం**



తొలిఅడుగు, మణుగూరు, ఏప్రిల్ 29 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలో రైతు వేదికలో నిర్వహిస్తున్న భూ భారతి అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్, భద్రాచలం %=ఙూ% దామోదర్ అనంతరం ఎమ్మెల్యే ని, జిల్లా కలెక్టర్ ని, %=ఙూ%ని సత్కరించి పూల గుచ్చముతో స్వాగతం పలికిన బూర్గంపాడు ఎమ్మార్వో ముజాహిద్, ఎంపీడీఓ. ఎమ్మెల్యే మాట్లాడుతూ భూ భారతి చట్టం అవగాహన సదస్సుకు హాజరై రైతులకు పలు అంశాలు జిల్లా కలెక్టర్ గారు వివరించారు అని భూ భారతి ద్వారా రైతుల భూములు సర్వే చేయించి హద్దులు నిర్ణయించి మ్యాపులతో సహా రిజిస్ట్రేషన్ సమయంలో ఇస్తారన్నారు..దీని వల్ల భూములు కబ్జా చేయడానికి అవకాశం ఉండదని రైతులు తమ భూములను ఆన్ లైన్లో చూసుకునే అవకాశం ఉంటుందని.గతంలో ఏవైనా భూ సమస్యలు వస్తే కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని భూ భారతితో 90శాతం తహసీల్దార్ వద్దే పరిష్కారం అవుతాయని తెలిపారు.లేదంటే ఆర్డీవో,కలెక్టర్లకు అప్పీల్ చేసుకోవచ్చన్నారు.భూసమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టం పై అవగాహనను ఏర్పరచుకోవాలని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు.ఈ యొక్క కార్యక్రమంలో అగ్రికల్చర్ %ూఙూ% తాతారావు, బూర్గంపాడు ఎమ్మార్వో ముజాహిద్, %వీూఙూ%, ప్రభుత్వ అధికారులు, బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుర్గంపూడి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, యూవజన నాయకులు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చప్పిడి వారి పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న డాక్టర్ చల్లా.



తొలి అడుగు దినపత్రిక : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. ఆలమూరు.

ఆలమూరు:మండల కేంద్రం ఆలమూరు ఎర్రకాలనీలో జరిగిన చప్పిడి అనిల్ కుమార్,రమ్యదేవి దంపతుల ముద్దుల కుమారుడు దీపక్ మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొని ముద్దులబాబుని ఆశీర్వదించిన ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు.

ఈ కార్యక్రమంలో డిపిరావు,ఎలుగుబంటి బూరయ్య,ఎలుగుబంటి చంటి,ఎలుగుబంటి వెంకన్న,తిరణం ఉమ,నార్గని వీరబాబు,నార్గని సెంథిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే సత్యానందరావు

తొలి అడుగు దినపత్రిక బీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. ఆలమూరు. ఆలమూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలో మొదటి,రెండవ,మూడవ స్థానం లో మరియు అధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను దుశ్శాలువాతో సత్కరించారు.అలాగే విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎమ్మెల్యే సత్యానందరావు ఆకాంక్షించారు.



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక
జనరల్ న్యూస్
బుధవారం
30 - 04 - 2025


# రాశి ఫలితాలు



మేషం : నూతన వ్యాపారాలను ప్రారంభించి లాభాలను అందుకుంటారు. వృత్తి ఉద్యోగాలలో శుభవార్తలు అందుతాయి. సమాజంలో పలుకుబడి పెరుగుతుంది. అన్ని వైపుల నుండి ఆదాయ మార్గాలు లభిస్తాయి. జీవిత భాగస్వామితో గృహమున సంతోషంగా గడుపుతారు. పుణ్య క్షేత్రాలు సందర్శించుకుంటారు.

వృషభం : ఉద్యోగస్తులు అనుకూల మార్పులు చోటు చేసుకుంటాయి. ముఖ్యమైన వ్యవహారాలు అనుకున్న సమయానికి పూర్తవుతాయి. కుటుంబ వ్యవహారాలలో చిన్నపాటి సమస్యలు ఉన్న అధిగమిస్తారు. నూతన ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి వ్యాపారాలు పుంజుకుంటాయి.

మిధునం : నూతన వ్యాపారాలకు పెట్టుబడులు అందుతాయి. సంతాన వివాహ ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. చాలా కాలంగా వేధిస్తున్న సమస్యలు తొలగుతాయి. ఆకస్మిక ధన లాభం కలుగుతుంది. ఉద్యోగస్తులకు బాధ్యతలలో ఆటంకాలు అధిగమించి ముందుకు సాగుతారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

కర్కాటకం : మొండి బాకీలు వసూలవుతాయి. వ్యాపార వ్యవహారాలలో కీలక నిర్ణయాలు అమలు పరుస్తారు. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల నుండి ఉపశమనం పొందుతారు. ఉద్యోగస్తులకు ఉన్నత పదవులు పొందుతారు. గృహమున నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

సింహం : వస్త్ర ఆభరణాలు కొనుగోలు చేస్తారు. వృత్తి వ్యాపారాలలో భాగస్వాములతో సఖ్యత కలుగుతుంది. గృహమున శుభకార్యాలు నిర్వహిస్తారు. నూతనోత్సాహంతో కొన్ని కార్యక్రమాలు ప్రారంభించి సకాలంలో పూర్తిచేస్తారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. నిరుద్యోగులకు నూతన అవకాశాలు అందుతాయి.

కన్య : చేపట్టిన వ్యవహారాల్లో విజయం సాధిస్తారు. సమాజంలో మీమాటకు విలువ పెరుగుతుంది. వ్యాపారాల విస్తరణకు నూతన పెట్టుబడులు అందుతాయి. ఉద్యోగాలలోఅధికారులతో సమస్యలు తీరి ఊరట చెందుతారు. భూ సంబంధిత క్రయ విక్రయాలు లాభసాటిగా సాగుతాయి. ఖర్చుల విషయంలో పునరాలోచన చెయ్యాలి.

తుల : పాత విషయాలు జ్ఞప్తికి తెచ్చుకుంటారు. చేపట్టిన పనులలో కార్యసిద్ధి కలుగుతుంది. నూతనవాహనాలు కొనుగోలు చేస్తారు దీర్ఘకాలిక సమస్యలు తీరి మానసిక ప్రశాంతత పొందుతారు. ప్రత్యర్థులు కూడా మిత్రులుగా మారి సహాయ సహకారాలు అందిస్తారు. వ్యాపార ఉద్యోగాలలో ఆశించిన మార్పులుంటాయి.

వృశ్చికం : ఇంటా బయట గౌరవ మర్యాదలు పెరుగుతాయి. కుటుంబంలో కొందరు ప్రవర్తన ఆశ్చర్యం కలిగిస్తుంది. ఆలోచనలు ఆచరణలో పెడతారు. వృత్తి వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగాలలో అనుకూలత పెరుగుతుంది. ఆర్థికంగా ఇబ్బంది ఉన్నప్పటికీ ఆదాయం విషయంలో లోటు ఉండదు.

ధనస్సు : ముఖ్యమైన కార్యక్రమాలు ప్రారంభించిన సకాలంలో పూర్తిచేస్తారు. పాత మిత్రుల సమాగమం ఆనందం కలిగిస్తుంది. ఖర్చుకు తగిన ఆదాయం ఉంటుంది. స్థిరాస్తి వివాదాలు రాజీ చేసుకుంటారు. వ్యాపారాలకు నూతన ప్రోత్సాహకాలు అందుతాయి. నిరుద్యోగులకు కలలు నిజమవుతాయి.

మకరం : వాహన కొనుగోలుకు అవరోధాలు తొలగుతాయి. వృత్తి వ్యాపారాలలో ఇతరులకు వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం మంచిది కాదు. ఆత్మీయుల సహాయ సహకారాలతో ఋణ సమస్యలు నుండి బయటపడతారు. ఉద్యోగస్తులకు అదనపుబాధ్యతల నుండి ఉపశమనం పొందుతారు.

కుంభం : కుటుంబ వ్యవహారాలలో స్థిరమైన ఆలోచనలు చెయ్యక కొత్త సమస్యలు చోటుచేసుకుంటాయి. అవసరాలకి ఆదాయం సరిపడక నూతన రుణాలు చేయాల్సి వస్తుంది. వ్యాపారాలు అంతంత మాత్రంగా సాగుతాయి. వృత్తి ఉద్యోగాలలో అదనపు భాధ్యతలు ఉంటాయి. చిన్నతరహా పరిశ్రమలకు ఒడిదుడుకులు తప్పవు.

మీనం : అవసరానికి ధన సహాయం లభిస్తుంది. నూతన వస్త్రఆభరణాలు కొనుగోలు చేస్తారు. ఇంటా బయట ఆదరణ పెరుగుతుంది. నిరుద్యోగులకు నూతన అవకాశాలు అందుతాయి. వ్యాపారాలలో నూతన ప్రణాళికలు అమలు చేసి లాభాలు అందుకుంటారు. ఉద్యోగస్తులు ఉన్నత పదవులు పొందారు.

# పోగొట్టుకున్న ఫోన్ల అందజేత



తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 29 : గజ్వేల్ డివిజన్ పరిధిలో గత కొన్ని రోజుల నుండి పడిపోయిన, దొంగలించబడిన (45) ఫోన్లను %జజు×=% టెక్నాలజీతో రికవరీ చేసి పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదేశానుసారం గజ్వేల్ ఒక ఫంక్షన్ హాల్లో ఈరోజు గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, సంబంధిత బాధితులకు అందజేశారు గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, మాట్లాడుతూ సెల్ ఫోన్ ఎక్కడైనా పడిపోయిన, ఎవ్వరైనా దొంగలించకపోయినా వెంటనే సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్)లో డాటా నమోదు చేయాలి ఫోన్ రికవరీ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది ఫోన్ దొరికిన బాధితులు మీ బంధువులలో, మీ గ్రామాలలో మీ స్నేహితులలో ఎవరిదైనా ఫోన్ దొంగతనం జరిగిన ఎక్కడైనా పడిపోయిన వెంటనే పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయాలి అనే విషయం పై వారందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. సెల్ఫోన్ పోయిందా.. అయితే టెన్షన్ పడకండి.. వెంటనే సీఈఐఆర్ లాగిన్ అయి వివరాలు నమోదు చేసుకుంటే తొందర్లోనే ఫోన్ ఎక్కడుందో కనిపెట్టొచ్చని తెలిపారు. ప్రస్తుత రోజుల్లో చిన్నవాళ్ల నుంచి వృద్ధుల వరకు ప్రతిఒక్కరి జీవితంలో సెల్ఫోన్ ఒక భాగమైపోయింది. ఒక్కోసారి ఫోన్ కనిపించకపోయినా.. ఎక్కడైనా పోగొట్టు. కున్నా.. ఎవరైనా దొంగిలించినా.. ఆ బాధ వర్ణణాతీతం. ఈ సమస్యను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక వెబ్ సైటను అందుబాటులోకి తీసుకొచ్చింది.. అదే సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్). సెల్ఫోన్ పోయిన వెంటనే సీఈఐఆర్ వెబ్సైట్ లో పూర్తి వివరాలు నమోదు చేస్తే వీలైనంత తొందరగా దొరికే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. సెల్ ఫోన్లు త్వరగా రికవరీ చేసిన పోలీస్ సిబ్బందిని అభినందించారు పడిపోయిన దొంగలించబడిన ఫోన్లు దొరికిన సంబంధిత బాధితులు ఆనందం వ్యక్తం చేసినారు పోయిన ఫోన్లు మళ్లీ దొరకదు అనుకున్నాము, కానీ పోలీసులు నూతన టెక్నాలజీ ఉపయోగించి ఫోన్లు రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు ఆనందం వ్యక్తం చేసి గజ్వేల్ డివిజన్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, తొగుట సిఐ లతీఫ్, గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, డివిజన్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మే డే దీక్షా దినం జయప్రదం చేయండి

- కార్మిక కోడ్ లు రద్దు చేయాలిలి
- సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య




తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 29 : అంతర్జాతీయ కార్మిక దీక్ష దినం మేడే జయప్రదం చేయాలని అన్ని గ్రామాల్లో పారిశ్రామిక వాడల్లో యూనియన్ల జెండాలను ఆవిష్కరించాలని, ప్రదర్శన చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య పిలుపునిచ్చారు. సిఐటియు గజ్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మేడే కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనాలు పెంచకుండా పని గంటల భారం పెంచుతూ, సంక్షేమ పథకాలు నిర్వీర్యం చేసే విధంగా నూతనంగా కార్మిక కోడ్లను ఏర్పాటు చేయడం జరిగిందని విమర్శించారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయడం జరిగిందని అన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలకు పెంచాలని, కార్మికులందరికీ ఈఎస్ఐపిఎఫ్ చట్టపరమైన సౌకర్యాలు అమలు చేయాలని గజ్వేల్ ఏరియాలో ఈఎస్ఐ డిస్పెన్సరీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి, పట్టణ కన్వీనర్ రాజు శివయ్య బాసయ్య గౌస్ వెంకటేశు సంతోష్ రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఎర్త్ ఫౌండేషన్ యువతను బాధ్యతాయుతమైన స్థానంలో నిలుపుతుంది - జగిత్యాల సి ఐ వేణు గోపాల్




తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 29 : ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న పోలీసు, డిఫెన్స్ పరీక్షల ఉచిత శిక్షణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఉచిత షూ" పంపిణీ కార్యక్రమం ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ ముద్రబోయిన రాజు అధ్యక్షతన ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా జగిత్యాల సి ఐ వేణు గోపాల్ పాల్గొని విద్యార్థులు దేశ రక్షణ రంగంలో ఉద్యోగాలు చేయుటకు ముందుకు వచ్చేలా చేసిన ఎర్త్ ఫౌండేషన్ కి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో, కచ్చితమైన ప్రణాళికతో చదివితే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని,ఎర్త్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ కార్యక్రమం అందరూ సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. మరొక అతిధి అబాకస్ నిపుణులు గంగాధర్ పాల్గొని ఎర్త్ ఫౌండేషన్ జగిత్యాల యువత కోసం ఆర్మీ శిక్షణ ఇవ్వడం మంచి శుభపరిణామం అని, తనవంతుగా విద్యార్థులకు గణితం మెళుకువలు నేర్పేల సహకారం అందిస్తా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ మంగళంపల్లి రాజు, సీనియర్ కో ఆర్డినేటర్ ఆంజనేయులు, స్పెక్ట్రమ్ ఇన్స్టిట్యూట్ ఎం డి నాగరాజు, ట్రైనర్ అనిల్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాల్షియం లోపిస్తే కనిపించే లక్షణాలు..



తొలి అడుగు : మన శరీరానికి కాల్షియం చాలా ముఖ్యం. కాల్షియం లోపం ఎముకలను బలహీనపరుస్తుందని సాధారణంగా భావిస్తుంటాము. కాల్షియం లోపం అనేక ఇతర రకాల సమస్యలను కలిగిస్తుంది. మన శరీరం అధిక నాణ్యత, అత్యుత్తమ సాంకేతికత కలిగిన యంత్రం. శరీరంలో ఏదైనా లోపం లేదా సమస్య ఉంటే, శరీరం మనకు సంకేతాలను ఇస్తుంది. కాల్షియం లోపం ఉన్నప్పుడు కూడా మన శరీరం మనకు సంకేతాలను ఇవ్వడం ప్రారంభిస్తుంది. ఈ సంకేతాలను లక్షణాలు అంటారు. శరీరంలో కాల్షియం లేకపోవడం వల్ల హైపోకాల్సెమియా వస్తుంది. కాల్షియం మన శరీరంలోని ఎముకల బలం, అభివృద్ధికి మాత్రమే బాధ్యత వహించదు. కాల్షియం మన శరీరంలో కండరాల సంకోచం, నాడీ వ్యవస్థ, రక్తం గడ్డకట్టడంపై కూడా పనిచేస్తుంది. శరీరంలో కాల్షియం లోపం ఉంటే, అనేక రకాల సమస్యలు వస్తాయి. ప్రారంభ లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే, తీవ్రమైన అనారోగ్యం సంభవించవచ్చు. అందుకే ప్రారంభ లక్షణాలను గుర్తించడం ద్వారా కాల్షియం లోపాన్ని తొలగించాలి. శరీరంలో కాల్షియం లోపం వల్ల తక్కువ రక్తపోటు, చేతులు, కాళ్ళు, ముఖం కండరాలలో తిమ్మిరి, చేతులు, కాళ్ళలో జలదరింపు లేదా తిమ్మిరి, మీరు బలహీనంగా లేదా అలసిపోయినట్లు అనిపించవచ్చు. అలాగే మాట్లాడటం లేదా మింగడంలో ఇబ్బంది పడవచ్చు. దీనితో పాటు, నిరాశ, ఆందోళన, చిరాకు కూడా సంభవించవచ్చు. మీరు నడవడానికి ఇబ్బందిగా అనిపించవచ్చు. దీనితో పాటు, పొడి చర్మం, క్రమరహిత హృదయ స్పందన కూడా దాని లక్షణాలు కావచ్చు. కాల్షియం లోపం ఉన్నప్పుడు ఈ లక్షణాలు ఖచ్చితంగా కనిపిస్తాయి. కొన్నిసార్లు ఒకటి, రెండు లేదా మూడు లేదా నాలుగు లక్షణాలు కనిపించవచ్చు. పైన పేర్కొన్న లక్షణాలలో ఏవైనా ఒకటి లేదా రెండు వారాల పాటు మీరు ఎదుర్కొంటుంటే, మీరు వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. శరీరంలో కాల్షియం లోపం ఉన్నప్పుడు లక్షణాలు వెంటనే కనిపించవు. లోపం కొనసాగితే లక్షణాలు బయటపడతాయి. అందుకే లక్షణాలు కనిపించినప్పుడు వైద్యుడిని సందర్శించడంలో ఆలస్యం చేయకూడదు. దీనితో పాటు, శరీరంలో కాల్షియం లోపాన్ని నివారించడానికి, పాలు, పెరుగు, కాల్షియం అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలి.

# ఫ్రిజ్‌లో రోజుల తరగడి బాటిల్ నీళ్లు నిల్వ చేసే అలవాటు ఉందా?




తొలి అడుగు: వేసవిలో చాలా మంది ఫ్రిజ్‌లోని చల్లని నీటిని తాగడం సర్వసాధారణంగా చూస్తూనే ఉంటాం. వేడిని తగ్గించడానికి, చాలా మంది సాధారణ నీటికి బదులుగా రిఫ్రిజిరేటర్ నుంచి చల్లని నీటిని తాగడానికి ఇష్టపడతారు. కొంతమంది ఒకేసారి 5 నుంచి 8 బాటిళ్లలో నీళ్లు నింపి, వారాల తరబడి ఫ్రిజ్‌లోనే నిల్వ చేస్తుంటారు. ఈ వేసవిలో చల్లని పానియాలు తాగేందుకు ప్రతి ఒక్కరూ ఇష్టపడతారు. దీంతో చాలా మంది ఫ్రిజ్‌లోని చల్లని నీటిని తాగడం సర్వసాధారణంగా చూస్తూనే ఉంటాం. వేడిని తగ్గించడానికి, చాలా మంది సాధారణ నీటికి బదులుగా రిఫ్రిజిరేటర్ నుంచి చల్లని నీటిని తాగడానికి ఇష్టపడతారు. కొంతమంది ఒకేసారి 5 నుంచి 8 బాటిళ్లలో నీళ్లు నింపి, వారాల తరబడి ఫ్రిజ్‌లోనే నిల్వ చేస్తుంటారు. గతంలో నీటిని చల్లగా ఉంచడానికి మట్టి కుండలను ఉపయోగించేవారు. కానీ ఇప్పుడు కూడా చాలా మంది వాడుతున్నప్పటికీ అధిక మంది మాత్రం ఫ్రిజ్ నుంచి నీళ్లు తాగుతున్నారు. సులభంగా చల్లగా మారుతాయని వారాల తరబడి నీటిని ఫ్రిజ్‌లో నిల్వ చేసే అలవాటు మీకూ ఉందా? తాగే నీటిని రిఫ్రిజిరేటర్‌లో ఎక్కువసేపు నిల్వ చేస్తే ఏమవుతుంది? ఇది ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో నిపుణుల మాటల్లో తెలుసుకుందాం.. ఈ రోజుల్లో చాలా మంది మట్టి కుండలలో కాకుండా ఫ్రిజ్‌లో నీటిని నిల్వ చేస్తున్నారు. తాగునీటిని ఫ్రిజ్‌లో ఎంతసేపు నిల్వ చేయవచ్చో చాలా మందికి తెలియదు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, తాగునీటిని రిఫ్రిజిరేటర్‌లో 24 గంటలు మాత్రమే ఉంచాలి. 24 గంటలకు మించి నిల్వ చేయవద్దు. అంటే నీటిని మార్చాలన్నమాట. తాగునీటిని ఎక్కువసేపు రిఫ్రిజిరేటర్‌లో ఉంచితే, ఆ నీటిలో బ్యాక్టీరియా పెరుగుతుంది. అందువల్ల బ్యాక్టీరియా కార్యకలాపాలను నివారించడానికి ప్రతి 24 గంటలకు తాగునీటిని మార్చడం మంచిది. ప్లాస్టిక్ బాటిళ్లలో నీటిని నిల్వ చేయకుండా ఉండటం కూడా మరీ మంచిది. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే.. ఫ్రిజ్ నుంచి నీటిని తీసిన వెంటనే తాగకూడదు. దానిలోని చల్లని శాతం తగ్గిన తర్వాతే దానిని తాగాలి. ఆరోగ్యాంగా ఉండాలంటే ఫ్రిజ్‌లోని నీటిని తాగడానికి బదులుగా మట్టి కుండలో నిల్వ చేసిన నీటిని తాగడం మంచిది.

## ముంజలు తినకపోతే ఎట్లాగండి..?



తొలి అడుగు : ఎండాకాలంలో లభించే తాటి ముంజలు ఆరోగ్య పరంగా అమృతమే అంటున్నారు ఆయుర్వేద నిపుణులు. శరీరాన్ని చల్లబరచడానికి, డీహైడ్రేషన్ నివారించడానికి, రోగ నిరోధక శక్తిని పెంపొందిచడానికి ముంజలు సహాయపడతాయట. విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు తాటి ముంజల ద్వారా శరీరానికి లభిస్తాయి. ఇవి కొన్ని రకాల క్యాన్సర్లను నుంచి మనకు రక్షణ కల్పిస్తాయి. భానుడి భగభగలు రోజురోజుకు పెరిగిపోతూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. వచ్చే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని అందరూ అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ కీలక సూచన చేసింది. దీంతో చాలామంది సమ్మర్ డైట్ ఫాలో అవుతున్నారు..వడదెబ్బ తగలకుండా పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అలాగే ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో ఇంట్లోనే ఉండటానికి ప్రయత్నిస్తున్నారు. మధ్యాహ్న వేళల్లో అత్యవసరమైతే బయటకు వస్తున్నారు. ఇంట్లో చల్లటి పానీయాలు తాగుతూ రెస్ట్ తీసుకుంటున్నారు. మరోవైపు వేసవి స్పెషల్ తాటి ముంజలను జనం ఇష్టంగా తింటున్నారు. అసలే మండే ఎండాకాలం.. ఇంట్లో నుంచి బయటికి వెళ్తే ఎండ దెబ్బతో బాడీ డిహైడ్రేషన్ గురవుతుంటి. అలాంటి సమయాల్లో తాటి ముంజలు తింటే మస్త్ రిలీఫ్ ఉంటుందంటున్నారు సిద్ధిపేట జిల్లా వాసులు. హుస్నాబాద్ మండలంలోని పందిళ్ళ, పొట్లపల్లి గ్రామాల్లో భారీగా తాటి వనాలు ఉన్నాయి. మండే వేసవిలో సూర్యుని భగభగను తట్టుకునేందుకు తాటి ముంజలతో చెక్ పెడుతున్నారు ఇక్కడి స్థానికులు. చిన్నా, పెద్ద తేడా లేకుండా తాటి వనాల్లోకి వెళ్లి తాటి ముంజలను లొట్టలేసుకుంటూ తింటున్నారు. సహజ సిద్ధంగా ఈ ఎండాకాలంలో మాత్రమే దొరికే తాటి ముంజలకు భలే డిమాండ్ ఏర్పడింది. ఈ తాటి ముంజల్లో క్యాలరీలు ఎక్కువ మొత్తంలో ఉంటాయని శరీరానికి కావలసిన శక్తిని అందిస్తాయని, బాడిలో ఉన్న హీట్‌ను బాగా తగ్గిస్తుంది అంటున్నారు స్థానికులు. 100 రూపాయలకు డజన్ తాటి ముంజలను అమ్ముతూ జీవనోపాధిని కొనసాగిస్తున్నారు ఇక్కడి గీత కార్మికులు. చాలామంది ముంజలపై గోధుమ రంగులో ఉండే పొట్టు తీసేసి తింటారు. కానీ ఆ పొట్టులోనే ఎన్నో రకాల పోషకాలుంటాయని, ఆరోగ్యానికి మంచిదని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

# వేసవిలో అధిక వేడితో తలనొప్పి వస్తుందా?



తొలి అడుగు : వేసవిలో ఎండ వేడిని తట్టుకోవడం కాస్త కష్టమే. శరీరం చాలా వేడిగా ఉంటుంది. పైగా ఒత్తిడి, అలసట కారణంగా శరీరంలో అనేక మార్పులు సంభవిస్తాయి. సూర్యకాంతి శరీర ఉష్ణోగ్రతను పెంచుతుంది. దీని ప్రభావం తలపై పడుతుంది. ఫలితంగా తలనొప్పి వస్తుంది. వాతావరణం వేడిగా ఉన్నప్పుడు తలనొప్పి రావడం సహజమే. వేసవిలో వచ్చే తల నొప్పిని నివారించడానికి ఇంట్లోనే సహజ పద్ధతుల్లో కొన్ని చిట్కాలు ట్రై చేయవచ్చు. ముఖ్యంగా వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించడంలో నువ్వుల నూనె చాలా సహాయపడుతుంది. ప్రతిరోజూ నువ్వుల నూనెతో తలకు సున్నితంగా మసాజ్ చేసుకోవడం వల్ల శరీరం అలసట, తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎండలో ఎక్కువ సమయం గడపడం వల్ల తలనొప్పి వస్తుంది. వీలైనంత వరకు నీడ ప్రాంతాల్లో ఉండటానికి ప్రయత్నించాలి. తలనొప్పిని నివారించడానికి తొలుత ఎండకు దూరంగా ఉండటం అలవాటు చేసుకోవాలి. ఇది తలనొప్పిని నివారిస్తుంది. ఒకవేళ ఎండలో బయటకు వెళ్ళవలసి వస్తే, గొడుగు తీసుకెళ్లడం లేదా తలపై స్కార్ఫ్ లేదా టోపీ ధరించడం మంచిది. ఇటువంటి ముందు జాగ్రత్త చర్యలు తలనొప్పిని నివారించడంలో సహాయపడతాయి. ఈ వేసవిలో ఎండ వల్ల వచ్చే తలనొప్పికి ఇంట్లోనే ఈ కింది విధంగా చికిత్స తీసుకోండి..

తులసి, అల్లంతో తయారు చేసిన టీ తయారు చేసి తాగాలి. ఎందుకంటే ఈ టీ తలనొప్పిని తగ్గించడానికి దివ్య ఔషధంగా పనిచేస్తుంది. ఈ టీ తాగడం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవు. ఎందుకంటే ఇది పూర్తిగా సహజమైనది.అలాగే మజ్జిగ కూడా ప్రభావవంతంగా పనిచేస్తుంది. దీన్ని తాగడం వల్ల తలనొప్పి తగ్గుతుంది. వేసవిలో చల్లని మజ్జిగ తాగడం వల్ల శరీరం చల్లబడటమే కాకుండా దాహం కూడా తీరుతుంది. ఇది శరీరంలో నీటి నిలుపుదలని పెంచడానికి సహాయపడుతుంది. మజ్జిగ తాగడం వల్ల తలనొప్పి, అలసట తగ్గుతాయి.

తేలిగ్గా జీర్ణమయ్యే ఆహారాలు తినాలి. అవును.. మజ్జిగ, చల్లని పండ్లు, సలాడ్లు వంటి ఆహారాలు శరీరాన్ని హైడ్రేట్ చేస్తాయి. అవి శరీర ఉష్ణోగ్రతను కూడా తగ్గిస్తాయి.తగిన విశ్రాంతి అవసరం. శరీరానికి తగిన విశ్రాంతి ఇవ్వడం ద్వారా తలనొప్పిని తగ్గించుకోవచ్చు. విశ్రాంతి సమయంలో శరీరం ఉత్తేజితమై ప్రశాంతంగా ఉంటుంది. అలాంటి విశ్రాంతి తలనొప్పి తీవ్రతను తగ్గిస్తుంది. యోగా, ప్రాణాయామం చేయాలి. ఇది వెంటనే తగ్గకపోయినా, భవిష్యత్తులో తలనొప్పి రాకుండా చేస్తుంది. వ్యాయమాలు శరీరాన్ని ప్రశాంతపరుస్తాయి. రక్త ప్రసరణను మెరుగుపరచడం ద్వారా తలనొప్పిని నివారిస్తాయి. ముఖ్యంగా వేసవిలో వ్యాయామాలు చేయడం వల్ల శరీరం వేడెక్కకుండా ఉంటుంది.

# మైథాలజీ పాయింట్‌తో 'దీక్ష'



తొలి అడుగు : కిరణ్, అలేఖ్యరెడ్డి జంటగా నటిస్తున్న చిత్రం 'దీక్ష'. స్వీయ దర్శకనిర్మాణంలో ప్రతాని రామకృష్ణగౌడ్ రూపొందిస్తున్నారు. షూటింగ్ పూర్తయింది. ఈ సందర్భంగా ప్రతాని రామకృష్ణగౌడ్ చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'ఒక వ్యక్తి దీక్ష, పట్టుదలతో పనిచేస్తే ఏదైనా సాధించవొచ్చనే స్ఫూర్తివంతమైన పాయింట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. లవ్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా మెప్పిస్తుంది. కథలోని మైథాలజికల్ పాయింట్ ఆసక్తికరంగా ఉంటుంది. కథానుగుణంగా సంగీత దర్శకుడు రాజ్‌కిరణ్ ఐదు చక్కటి పాటలిచ్చారు. మే నెలలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం' అన్నారు. ఈ సినిమాలో తాను ప్రత్యేకగీతంలో నర్తించానని ఆక్సఖాన్ తెలిపింది. ఆర్.కె.ఫిల్మ్స్, సిగ్ధ క్రియేషన్స్ పతాకాలపై ఆర్.కె.గౌడ్, పి.అశోక్‌కుమార్ ఈ చిత్రాన్ని నిర్మించారు.

# ఎన్టీఆర్-నీల్ సినిమా వచ్చేది ఆరోజే!




తొలి అడుగు : ఎన్టీఆర్ కథానాయకుడిగా 'కేజీఎఫ్' ఫేమ్ ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా సినిమా రిలీజ్ డేట్‌ను ఖరారైంది. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది జూన్ 25న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఇటీవలే ఈ సినిమా తాలూకు కీలక షెడ్యూల్ మంగళూరులో మొదలైంది. ఇందులో ఎన్టీఆర్ పాల్గొంటున్నారు. హై ఇంటెన్సిటీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో ఎన్టీఆర్ మునుపెన్నడూ చూడని విధంగా సరికొత్త మాస్ అవతారంలో కనిపిస్తారని చిత్రబృందం పేర్కొంది. 'ఎన్టీఆర్‌నీల్' అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందిస్తున్న ఈ చిత్రం నిర్మాణ దశ నుంచే అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నది. దర్శకుడు ప్రశాంత్‌నీల్ తనదైన శైలిలో రోమాంచిత పోరాట ఘట్టాలు, గ్రాండియర్ మేకింగ్‌తో ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నాడని, సిల్వర్‌స్క్రీన్‌పై సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను అందిస్తుందని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: భువన్‌గౌడ, సంగీతం: రవి బస్రూర్, నిర్మాతలు: కల్యాణ్‌రామ్ నందమూరి, నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి, హరికృష్ణ కొసరాజు, నిర్మాణ సంస్థ: మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్, రచన-దర్శకత్వం: ప్రశాంత్‌నీల్.

# అప్పట్లో నాకు అదే పెద్ద సమస్య

తొలి అడుగు : 'సంక్రాంతికి వస్తున్నాం' హిట్‌తో జోష్ మీదున్నారు అందాలభామ మీనాక్షి చౌదరి. ప్రస్తుతం నవీన్ పోలిశెట్టి 'అనగనగా ఒక రాజు' సినిమాలో నటిస్తూ బిజీగా ఉన్నారమె. కాలేజీ రోజుల్లో తాను ఎదుర్కొన్న ఓ సమస్య గురించి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికరంగా చెప్పుకొచ్చారు మీనాక్షి. 'కాలేజీ రోజుల్లో చాలామంది నాతో డిస్టెన్స్ మెయింటైన్ చేసేవారు. ప్రత్యేకంగా చూసేవారు. దాంతో నేను కూడా ఇతరులతో ఫ్రీగా ఉండలేకపోయేదాన్ని. మాట్లాడటానికి కూడా ఇబ్బంది పడేదాన్ని. దానికి బలమైన కారణం ఉంది. అదేంటంటే.. ఆ రోజుల్లోనే నా ఎత్తు 6.2. దాంతో నా పక్కన నడిచేందుకు ఫ్రెండ్స్ ఇష్టపడేవారు కాదు. అబ్బాయిలైతే డిస్టెన్స్ మెయింటెన్ చేసేవాళ్లు. అప్పట్లో నా ఎత్తే నాకు అతిపెద్ద సమస్య. ఓ రోజు నాన్నకు నా సమస్యను వివరించా. ఆయన ఆర్మీ ఆఫీసర్. ఏదైనా నిర్మొహమాటంగా చెప్పేస్తారు.

'నీ సమస్యను నువ్వే పరిష్కరించుకో..' అని సింపుల్‌గా సెలవిచ్చారు. అప్పటినుంచే నా గురించి నేను ఆలోచించడం మొదలుపెట్టా. ఆ క్రమంలోనే అందాల పోటీల్లో పాల్గొన్నా. నటిగా మారా. వచ్చిన ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకుంటూ ఇక్కడిదాకా వచ్చా.' అంటూ చెప్పుకొచ్చారు మీనాక్షి చౌదరి.



# ఇద్దరు బన్నీలు.. ముగ్గురు హీరోయిన్లు?



తొలి అడుగు : 'పుష్ప2' తర్వాత అల్లు అర్జున్ స్థాయి ఆకాశమంత ఎత్తుకు చేరుకుంది. ఆయన సినిమా బడ్జెట్ కూడా వందలకోట్లకు చేరింది. ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో బన్నీ నటించనున్న సినిమాకు బడ్జెట్ 600కోట్ల పై మాటేనట. సైన్స్ ఫిక్షన్ నేపథ్య కథాంశంతో తెరకెక్కనున్న ఈ చిత్రంలో విజువల్ ఎఫెక్ట్స్‌కి పెద్ద పీట వేయనున్నారు. ఇందులో భాగంగానే అంతర్జాతీయ గ్రాఫిక్స్ కంపెనీలు ఈ సినిమాకోసం పనిచేస్తున్నాయి. కథ ప్రకారం బన్నీ ఇందులో ద్విపాత్రాభినయం చేస్తున్నట్టు తెలుస్తున్నది. అదే నిజమైతే అల్లు అర్జున్ అభిమానులకు కన్నుల పండుగే. ఇదిలావుంటే ఈ సినిమాలో ముగ్గురు కథానాయికలకు స్థానం ఉన్నదట. ఇప్పటికే ఓ కథానాయికగా జాన్వీకపూర్ పేరు బలంగా వినిపిస్తున్నది. మరో కథానాయికగా మృణాల్ ఠాకూర్‌ని తీసుకున్నారని వినికిడి. మృణాల్ కూడా ఈ విషయాన్ని చూచాయగా ఇటీవల ధృవీకరించింది. ఇప్పుడు మూడో హీరోయిన్‌గా అనన్య పాండే పేరు వినిపిస్తుంది. నిజంగా ఈ ముగ్గురూ కథానాయికలైతే.. సినిమా కలర్‌ఫుల్‌గా ఉంటుందని ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. ఈ పానిండియా సినిమాను సన్ పిక్చర్స్ సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న విషయం తెలిసిందే.

# గంభీర్‌ను మిస్ అవుతున్నా.. అతడుంటే మా ఆట వేరేలా ఉండేది..!



తొలి అడుగు డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్ 18వ ఎడిషన్‌లో తేలిపోతోంది. నిరుడు లీగ్ దశ నుంచి వరుస విజయాలతో ఫైనల్ ఆడిన కోల్‌కతా ఆల్‌రౌండ్ షోతో ట్రోఫీని ముద్దాడింది. కానీ, ఈసారి మాత్రం స్థాయికి తగ్గట్టు ఆడడం లేదు. టాపార్డర్ రాణిస్తున్నా.. మిడిలార్డర్ వైఫల్యంతో ప్లే ఆఫ్స్ రేసులో వెనకపడింది. ఈ పరిస్థితుల్లో మంగళవారం ఢిల్లీ క్యాపిటల్స్‌తో కీలక పోరుకు సిద్దమైంది కోల్‌కతా. ఈ మ్యాచ్‌కు ముందు కేకేఆర్ పేసర్ హర్షిత్ రానా మాట్లాడుతూ గౌతం గంభీర్ ను మిస్ అవుతున్నట్టు చెప్పాడు. 'ఈ సీజన్‌లో మా జట్టు మెంటార్‌గా సేవలందించిన గౌతం గంభీర్‌ను మిస్ అవుతోంది. డ్రెస్సింగ్ రూమ్‌లో గౌతీ ఉండే ఆ జోషే వేరు. అతడి పాజిటివ్ దృక్పథం మాలో కొత్త ఉత్తేజాన్ని నింపేది. అయితే.. వ్యక్తిగతంగా నేను గంభీర్‌ను ఎంతగానో మిస్ అవుతున్నా.

# శతకాలతో రెచ్చిపోతున్న చిచ్చరపిడుగులు.. నలుగురిలో కామన్‌పాయింట్ అదే..!



తొలి అడుగు : 'బ్రహ్మయ్యకు అర్థం కాని తలరాతలు కుర్రాళ్లు.. బ్రహ్మాండం బద్దలు కొట్టే అణుబాంబులు కుర్రాళ్లు' అని అన్నాడో సినీకవి. అతడు చెప్పినట్టే ఈకాలం కుర్రాళ్లు ఏరంగంలోనే ఇరగదీస్తున్నారు. ముఖ్యంగా క్రికెట్ విషయానికొస్తే ఐపీఎల్‌లో విధ్వంసక ఇన్నింగ్స్‌లతో వీరంగం సృష్టిస్తున్నారు. వరల్డ్ క్లాస్ బౌలర్లకు చుక్కలు చూపిస్తూ.. సిక్సర్లు, ఫోర్లతో మెరుపు శతకాలు బాదేస్తున్నారు. సోమవారం జైపూర్‌లో వైభవ్ సూర్యవంశీ సునామీలా విరుచుకపడి రికార్డు సెంచరీ కొట్టేశాడు. కేవలం 35 బంతుల్లోనే ఈ చిచ్చరపిడుగు వందతో గర్జించాడు. దాంతో, ఐపీఎల్ చరిత్రలోనే రెండో వేగవంతమైన శతకం నమోదు చేశాడు. 18వ ఎడిషన్‌లో మూడంకెల స్కోర్ సాధించిన నాలుగో క్రికెటర్‌గా నిలిచాడీ కుర్రాడు.

# రాణించిన రింకూ, రఘువంశీ .. ఢిల్లీ ముందు భారీ లక్ష్యం




తొలి అడుగు : ప్లే ఆఫ్స్ పోరులో వెనకబడిన కోల్‌కతా నైట్ రైడర్స్(%ఖఖ=%) కీలకపోరులో భారీ స్కోర్ చేసింది. సమిష్టిగా రాణించిన కోల్‌కతా బ్యాటర్లు ఢిల్లీ క్యాపిటల్స్‌కు 200 ప్లస్ లక్ష్యాన్ని నిర్దేశించారు. మిడిలార్డర్ విఫలమైనా యువకెరటం అంగ్‌క్రిష్ రఘువంశీ(44) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. అజింక్యా రహానే(26), రింకూ సింగ్ (36)లతో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. అయితే.. వరుస విరామాల్లో వికెట్లు తీసిన ఢిల్లీ బౌలర్లకు కోల్‌కతా హిట్టర్లకు ముకుతాడు వేశారు. డెత్ ఓవర్లలో ఆండ్రూ రస్సెల్(17) చెలరేగి ఆడడంతో కోల్‌కతా నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 204 రన్స్ చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతా నైట్ రైడర్స్‌కు ఓపెనర్లు శుభారంభమిచ్చారు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లను దంచేస్తూ సునీల్ నరైన్(27), రహ్మనుల్లా గుర్బాజ్(26)లు దూకుడుగా ఆడారు. దాంతో, పవర్ ప్లేలో రన్స్ చేసింది. కోల్‌కతా భారీ స్కోర్‌కు బాటలు వేస్తున్న ఈ జోడీని విడదీసిన మిచెల్ స్టార్క్(3-43) ఢిల్లీకి తొలి బ్రేకిచ్చాడు. గుర్బాజ్ ఔటైన 27 పరుగులకు విప్రజ్ నిగమ్ ఓవర్లో నరైన్ ఎల్బీగా వెనుదిరిగాడు. ఆ తర్వాత కెప్టెన్ అజింక్యా రహానే(26), అంగ్‌క్రిష్ రఘువంశీ(44)లు ధాటిగా ఆడారు. అయితే.. అక్షర్ పటేల్(2-27) సూపర్ డెలివరీతో రహానేను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. ఈ సీజన్‌లో పెద్దగా ఫామ్‌లోలేని వెంకటేశ్ అయ్యర్(7)ను ఔట్ చేసిన అక్షర్ కోల్‌కతాను కష్టాల్లోకి నెట్టాడు.

## ఇంగ్లండ్ కెప్టెన్‌గా ఆల్‌రౌండర్.. 12 ఏళ్ల ఎదురుచూపు ఫలించింది



తొలి అడుగు సీనియర్ ఆల్‌రౌండర్ నాట్ సీవర్ బ్రంట్ ఇంగ్లండ్ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికైంది. ఇప్పటివరకూ వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న సీవర్.. హీథర్ నైట్ వారసురాలిగా త్వరలోనే సారథిగా బాధ్యతలు చేపట్టనుంది. గత కొంతకాలంగా బ్యాటుతో, బంతితో నిలకడగా రాణిస్తున్న సీవర్‌ను తదుపరి కెప్టెన్‌గా సెలెక్టర్లు ఎంపిక చేశారు. ఈ విషయాన్ని ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు మంగళవారం వెల్లడించింది. ఇన్ని రోజులు జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించిన ఈ ఆల్‌రౌండర్ కెప్టెన్సీ వరించడంపై సంతోషం వ్యక్తం చేసింది. ఎట్టకేలకు తన కల సాకారం అయిందని మురిసిపోతోందీ మూడు ఫార్మాట్లలో ఇంగ్లండ్‌కు వెన్నెముకలా నిలుస్తున్న సీవర్. 'ఇంగ్లండ్ మహిళల జట్టు కెప్టెన్‌గా ఎంపికైనందుకు చాలా గర్వంగా, సంతోషంగా ఉంది. ఇది నాకు గొప్ప గౌరవం. నేను ఎంతో కాలంగా ఈ రోజు కోసం ఎదురు చూస్తున్నాను. 2013లో ఇంగ్లండ్ తరఫున తొలి మ్యాచ్ ఆడాను. మైదానంలోకి దిగిన ప్రతిసారి జట్టు విజయం కోసం సర్వశక్తులు ఒడ్డాను. ఇప్పుడు కొత్త బాధ్యతలు చేపట్టబోతున్నా. కెప్టెన్‌గా ఇంగ్లండ్ టీమ్‌ను నడిపించేందుకు ఉత్సాహంగా ఉన్నాను. మళ్లీ జట్టును గెలుపు బాట పట్టిస్తాను' అని సీవర్ బ్రంట్ వెల్లడించింది. ఆస్ట్రేలియా పర్యటనలో యాషెస్ సిరీస్ లో హీథర్ నైట్ కెప్టెన్సీలోని ఇంగ్లండ్ దారుణంగా విఫలమైంది. ఆ ఓటమికి బాధ్యత వహిస్తూ హీథర్ నాయకత్వ బాధ్యతల నుంచి వైదొలిగింది. దాంతో, కొత్త సారథి వేట మొదలుపెట్టిన ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు వైస్ కెప్టెన్‌గా ఉన్న సీవర్ బ్రంట్ వైపు మొగ్గు చూపింది. త్వరలోనే వెస్టిండీస్‌తో మూడు వన్డేల సిరీస్‌తో సీవర్ బ్రంట్‌కు తొలి సవాల్ ఎదరుకానుంది

# ఐపీఎల్ రికార్డు బ్రేకర్‌కు రివార్డు.. 10 లక్షలు ఇవ్వనున్న బిహార్ సీఎం



తొలి అడుగు

ఐపీఎల్‌లో రికార్డు సెంచరీతో చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ పై ప్రశంసలు కురుస్తున్నాయి. టీమిండియా భవిష్యత్ స్టార్ అంటూ మాజీ క్రికెటర్లు 14 ఏళ్ల వైభవ్‌కు కితాబులిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ అభినందనలు తెలిపారు. తమ రాష్ట్రం ఖ్యాతిని యావత్ ప్రపంచం విస్తరించిన వైభవ్‌కు ప్రైజ్‌మనీ ప్రకటించారు. చిన్నవయసులోనే రికార్డులు బద్దలు కొట్టిన అతడికి రూ.10 లక్షల రికార్డు ఇస్తామని సీఎం వెల్లడించారు. 'వైభవ్ సూర్యవంశీకి అభినందనలు. ఐపీఎల్ చరిత్రలో రికార్డు సెంచరీ బాదిన అతడికి నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. తన శ్రమ, ప్రతిభతో ఐపీఎల్లో సంచనంగా మారాడు. భారత క్రికెట్ జట్టుకు భవిష్యత్ తారగా ఆవతరించాడు. ఐపీఎల్‌లో వైభవ్ ప్రదర్శన పట్ల మేమంతా చాలా సంతోషంగా ఉన్నాం' అని నితీశ్ ప్రకటనలో తెలిపారు.

12 ఏళ్లకే రంజీల్లో

బిహార్‌కు చెందిన వైభవ్‌కు.. చిన్నప్పట్నుంచీ క్రికెట్ అంటే ఇష్టం. కోచ్ మనీశ్ ఓఝా సలహాలతో రాటుదేలిన ఈ కుర్రాడు 12 ఏళ్లకే రంజీల్లో అరంగేట్రం చేశాడు. బిహార్ తరఫున ఖతర్నాక్ ఇన్నింగ్స్‌లు ఆడి ఐపీఎల్ ఫ్రాంచైజీల దృష్టిలో పడ్డాడు. మెగా వేలంలో రాజస్థాన్ ఫ్రాంచైజీ అతడిని రూ.1.1 కోట్లకు కొన్నది. దాంతో, ఐపీఎల్‌లో అతి పిన్నవయస్కుడైన క్రికెటర్‌గా వైభవ్ రికార్డు నెలకొల్పాడు.

వైభవ్ సూర్యవంశీ(101) సెంచరీ అభివాదం ఇక మైదానంలోనూ తన దూకుడు చూపిస్తూ ఈ యంగ్‌స్టర్ 35 బంతుల్లో సెంచరీతో గర్జించాడు. ఐపీఎల్ చరిత్రలోనే రెండో వేగవంతమైన శతకం నమోదు చేశాడు. గుజరాత్ టైటాన్స్ బౌలర్లను ఊచకోత కోస్తూ.. వైభవ్ విధ్వంసక సెంచరీ బాదేయండంతో 210 పరుగుల లక్ష్యాన్ని రాజస్థాన్ 18.5 ఓవర్లలోనే ఛేదించింది.